మనం..మనం.. మనఊరి కోసం
RNI/APTEL/26/A3829
ప్రభ మనం
TELUGU DAILY
తెలుగు డైలీ
Gmail: prabhamanam@gmail.com

విలేకరులు కావలెను.
WANTED... WANTED...
ఆంధ్ర, తెలంగాణ నుండి
వెలువడుతున్న తెలుగు జాతీయ దినపత్రిక
ప్రభ మనం తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు,
ఆర్సీ ఇంచార్జిలు,సిసి ఇంఛార్జిలు మరియు మండల
విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.
ఎడిటర్: వి. లింగమూర్తి
9000367833, 8074937223

కర్నూలు : ఎడిటర్ - వడ్డే లింగమూర్తి | సంపుటి : 1 సంచిక : 46 | పేజీలు : 4 వెల రూ./-4 | email: prabhamanam@gmail.com | శనివారం 04-07-2026

## పాకిస్థాన్‌లో ఘోర బస్సు ప్రమాదం 40 మంది మృతి

- పాకిస్థాన్‌లో లోయలో పడిపోయిన ప్రయాణికుల బస్సు
- ప్రమాదంలో కనీసం 40 మంది మృతి, 8 మందికి గాయాలు
- బ్రేకులు ఫెయిల్ కావడం, అధిక ప్రయాణికులే కారణం!
- బలూచిస్థాన్, ఖైబర్ పఖ్తుంఖ్వా సరిహద్దుల్లో ఘటన



పాకిస్థాన్‌లో శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ప్రయాణికులతో వెళుతున్న బస్సు అదుపుతప్పి లోతైన లోయలో పడిపోవడంతో కనీసం 40 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంలో మరో ఎనిమిది మంది - మిగతా 2 లో

## ఇన్నాళ్లూ ఖమేనీ భౌతిక కాయాన్ని ఎలా భద్రపరిచారో తెలుసా?

- అమెరికా-ఇజ్రాయెల్ దాడుల్లో మరణించిన ఖమేనీ
- నాలుగు నెలల తర్వాత ప్రారంభమైన అంత్యక్రియలు
- ఇంతకాలం కోల్డ్ స్టోరేజ్‌లో భద్రపరిచిన భౌతికకాయం
- వివిధ నగరాల్లో భారీ స్థాయిలో తుది వీడ్కోలు ఏర్పాట్లు
- జూలై 9న మషద్‌లో జరగనున్న ఖననం



ఇరాన్ అత్యున్నత నేత అయతొల్లా అలీ ఖమేనీ మరణించిన నాలుగు నెలల తర్వాత ఆయన అంత్యక్రియల ప్రక్రియ ప్రారంభమైంది. అమెరికా-ఇజ్రాయెల్ దాడుల కారణంగా ఫిబ్రవరి 28న ఆయన కన్నుమూయగా, భద్రతా కారణాల - మిగతా 2 లో

## బీఆర్ఎస్ అప్పులు రూ.8.21 లక్షల కోట్లు కాదా?



- హరీశ్‌పై భట్టి తీవ్ర విమర్శలు
- అప్పులపై కేసీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్
- కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీ భారం తగ్గించిందన్న డిప్యూటీ సీఎం
- సింగరేణిని బీఆర్ఎస్ సంక్షోభంలోకి నెట్టిందని విమర్శ

తెలంగాణ అప్పులపై అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ఈసారి డిప్యూటీ సీఎం భట్టి - మిగతా 2 లో

## పేదల ఆర్థిక భరోసా
# సీఎం రిలీఫ్ ఫండ్

- ఏపీ, తెలంగాణలో ఎవరు అర్హులు? ఎలా దరఖాస్తు చేసుకోవాలి?
- సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సాయం ఎలా లభిస్తుంది?
- సీఎంఆర్ఎఫ్‌లో ప్రధానంగా రెండు విధానాల ద్వారా ఆర్థిక సహాయం అందుతుంది.
- దరఖాస్తు చేసుకునే ముందు కొన్ని కీలక పత్రాలు సిద్ధంగా ఉంచాలి.
- ఈ పథకం ద్వారా ఆర్థిక సహాయం పొందవచ్చు.




సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో పేద కుటుంబాలు ఖరీదైన వైద్య చికిత్సలు, ప్రమాదాలు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఆర్థిక సాయం పొందవచ్చు. అర్హతలు, అవసరమైన పత్రాలు, రీఇంబర్స్‌మెంట్, గ్యారంటీ విధానం, ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ దరఖాస్తు ప్రక్రియతో పాటు ఏయే సమస్యలకు ఈ పథకం వర్తిస్తుందో పూర్తి వివరాలు తెలుసుకోండి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అత్యవసర పరిస్థితుల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి కీలక ఆర్థిక భరోసాను అందిస్తోంది. ముఖ్యంగా

## అప్పుల లెక్కల్లో పొంతన లేదు



- రాష్ట్ర అప్పుల విషయంలో కాంగ్రెస్ అబద్ధాలు చెబుతోందన్న హరీశ్ రావు
- సంగారెడ్డిలో జరిగిన అవగాహన సదస్సులో ప్రభుత్వ తీరుపై విమర్శలు
- మంత్రి జూపల్లి లేఖ ప్రకారం అప్పు రూ.1.77 లక్షల కోట్లు అని వెల్లడి
- ప్రభుత్వ పెద్దల లెక్కల్లోనే తేడాలు ఉన్నాయని ఆరోపణ

రాష్ట్ర అప్పుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలు చెబుతోందని, ప్రభుత్వ - మిగతా 2 లో

## ఎస్ఐఆర్ నిలిపేయండి సుప్రీంకోర్టుకు విపక్షాల వినతి




- సుప్రీంకోర్టుకు 23 మంది విపక్ష నేతల లేఖ
- ఓటర్ల తొలగింపుపై తీవ్ర అభ్యంతరం
- ఈవీఎంలపై ప్రజా చర్చ కోరిన విపక్షాలు
- కేంద్ర సంస్థలను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపణ
- ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని వ్యాఖ్య

దేశ ఎన్నికల ప్రక్రియపై తీవ్ర ఆందోళనలు వ్యక్తం చేస్తూ విపక్షాలు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాశాయి. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని కోరాయి. ప్రజాస్వామ్య వ్యవస్థకు ముప్పు ఏర్పడిందని ఆరోపించాయి. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో పాటు 23 మంది విపక్ష నేతలు ఈ లేఖపై సంతకం - మిగతా 2 లో

## మేము సంపాదిస్తే తప్పేంటి?
# క్రిప్టో వివాదంపై నోరు విప్పిన ట్రంప్

- క్రిప్టో వ్యాపారాల ద్వారా ట్రంప్ కుటుంబానికి రూ. 11,600 కోట్లకు పైగా ఆదాయం
- ఆర్థిక సమాచార వెల్లడిలో సంచలన విషయాలు
- తమ సంపాదనలో చట్టవిరుద్ధం ఏమీ లేదన్న అమెరికా అధ్యక్షుడు
- ట్రంప్ బ్రాండ్ క్రిప్టో కాయిన్స్ కొని భారీగా నష్టపోయిన సామాన్య ఇన్వెస్టర్లు
- అధికారాన్ని అడ్డం పెట్టుకుని వ్యాపారాలు చేస్తున్నారంటూ డెమొక్రాట్ల మండిపాటు




క్రిప్టోకరెన్సీ వ్యాపారాల ద్వారా సంపాదించిన భారీ లాభాలపై వస్తున్న విమర్శలను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఖండించారు. తమ వ్యాపార సామ్రాజ్యం సంపాదించిన నిధులలో ఎలాంటి 'చట్టవిరుద్ధమైన' లేదా తప్పుడు విధానాలు లేవని సమర్థించుకున్నారు. ఇటీవల విడుదలైన అధ్యక్షుడి అధికారిక ఆర్థిక సమాచార

## ప్రధాని మోదీకి 'చిన్న చెల్లెలు' వచ్చింది!



- జపాన్ ప్రధానిని చెల్లెలుగా సంబోధించిన ప్రధాని మోదీ
- షింజో అబేను అన్నయ్యగా భావించేదాన్నని వెల్లడించిన తకాయిచి
- తొలి భారత పర్యటనకు వచ్చిన జపాన్ తొలి మహిళా ప్రధాని తకాయిచి

భారత్, జపాన్ దేశాల మధ్య వ్యూహాత్మక సంబంధాలు నూతన శిఖరాలకు - మిగతా 2 లో

## విజయవాడలో గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో పవన్ కల్యాణ్ భేటీ



- వివిధ అంశాలపై గవర్నర్ తో ఫలప్రదమైన చర్చ జరిగిందని వెల్లడించిన పవన్
- అంతకుముందు సైబర్ క్రైమ్ ఐజీ ఆకే రవికృష్ణతో సమావేశం
- గంజాయి, డ్రగ్స్ నిర్మూలనపై 'ఈగల్' విభాగం నివేదిక సమర్పణ
- సోషల్ మీడియా వేధింపులపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని ఐజీ వెల్లడి

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శుక్రవారం నాడు రాష్ట్ర గవర్నర్ - మిగతా 2 లో

## జేఎస్‌డబ్ల్యూ స్టీల్ ప్లాంట్‌తో సీమ దశ మారిపోతుంది



- సున్నపురాళ్లపల్లి వద్ద జేఎస్‌డబ్ల్యూ గ్రీన్ స్టీల్ ప్లాంట్ పనులకు చంద్రబాబు శ్రీకారం
- ప్రకటన విడుదల చేసిన నారా లోకేశ్
- సీమ దశాబ్దాల కలను నిజం చేస్తూ చారిత్రాత్మక అడుగు వేశామని వ్యాఖ్య
- ఈ ప్రాజెక్టుతో స్థానిక యువతకు వేలాది ఉద్యోగాలు లభిస్తాయని ధీమా
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఏపీని ప్రగతి పథంలో నిలుపుతామన్న లోకేశ్

రాయలసీమ ప్రజల దశాబ్దాల కల అయిన కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణంలో చారిత్రాత్మక - మిగతా 2 లో

# జగన్ పై చంద్రబాబు ఫైర్

- మొన్న మావిగన్, నిన్న విజయవాడ... రేపు ఏమంటారో!:
- కడప జిల్లా జమ్మలమడుగులో జేఎస్‌డబ్ల్యూ స్టీల్ ప్లాంట్ పనులు ప్రారంభం
- రాజధానిపై జగన్ 'మావిగన్' వ్యాఖ్యలను తీవ్రంగా విమర్శించిన సీఎం చంద్రబాబు
- మొత్తం రూ.36,700 కోట్లతో గ్రీన్ స్టీల్ ప్లాంట్.. 24 నెలల్లో పూర్తి చేస్తామని హామీ
- గత ప్రభుత్వంలో రెండుసార్లు మోసపూరిత శంకుస్థాపనలు జరిగాయని ఆరోపణ
- రాయలసీమను పారిశ్రామిక, హార్టికల్చర్ హబ్‌గా మారుస్తామని స్పష్టం చేసిన సీఎం




"అసెంబ్లీలో అమరావతిని రాజధానిగా ఒప్పుకొని, అధికారంలోకి వచ్చాక మూడు రాజధానుల నాటకమాడి, అధికారం పోయాక నిన్న విజయవాడ, నేడు 'మావిగన్' అంటూ మాట్లాడుతున్నారు. ఇది మతిస్థిమితం లేని రాజకీయానికి నిదర్శనం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు... వైసీపీ అధినేత జగన్ పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్ర భవిష్యత్తు, ప్రజల ఆత్మాభిమానంతో ముడిపడిన రాజధాని వంటి సున్నితమైన అంశంపై బాధ్యతారహితంగా

# విజయవాడలో గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో పవన్ కల్యాణ్ భేటీ





మొదటిపేజీ తరువాయి - ఎస్. అబ్దుల్ నజీర్‌తో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సాయంత్రం పవన్ విజయవాడలోని లోక్ భవన్ కు వెళ్లారు. ఈ భేటీ చాలా ఆత్మీయంగా, ఫలప్రదంగా జరిగిందని పవన్ కల్యాణ్ ఎక్స్ వేదికగా తెలిపారు. పలు అంశాలపై ఇరువురూ చర్చించుకున్నారని, గవర్నర్ మార్గదర్శకత్వం, ఆతిథ్యం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. అంతకుముందు, పవన్ కల్యాణ్ మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయంలో 'ఈగల్' విభాగం చీఫ్, సైబర్ క్రైమ్ ఐజీ ఆకే రవికృష్ణతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఈగల్ విభాగానికి సంబంధించిన వార్షిక నివేదికను ఐజీ, పవన్‌కు అందజేశారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల నివారణకు తీసుకుంటున్న చర్యలు, సాధించిన ఫలితాలను నివేదికలో పొందుపరిచారు. అలాగే, సోషల్ మీడియాలో జరుగుతున్న వేధింపులు, ట్రోలింగ్, ముఖ్యంగా మహిళలను లక్ష్యంగా చేసుకుని అసభ్యకర పోస్టులు పెట్టేవారిపై సైబర్ క్రైమ్ విభాగం తీసుకుంటున్న కఠిన చర్యల గురించి పవన్ కల్యాణ్‌కు వివరించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది.

## జేఎస్‌డబ్ల్యూ స్టీల్ ప్లాంట్‌తో సీమ దశ మారిపోతుంది

మొదటిపేజీ తరువాయి - అడుగు పడిందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం క్షేత్రస్థాయిలో పనులను వేగవంతం చేశామని ఆయన శుక్రవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. ఈ ప్రాజెక్టు ద్వారా రాయలసీమ రూపురేఖలు మారనున్నాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇదే క్రమంలో విజయనగరంలో జేఎస్‌డబ్ల్యూ పారిశ్రామిక పార్కు పనులను కూడా ప్రారంభించినట్లు పేర్కొన్నారు. జమ్మలమడుగు నియోజకవర్గంలోని సున్నపురాళ్లపల్లి వద్ద 2 మిలియన్ టన్నుల సామర్థ్యంతో జేఎస్‌డబ్ల్యూ గ్రీన్ స్టీల్ ప్లాంట్, 350 మెగావాట్ల సామర్థ్యంతో జేఎస్‌డబ్ల్యూ నియో ఎనర్జీ ప్లాంట్ పనులకు ఇవాళ సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టడం తెలిసిందే. దీనిపై లోకేశ్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రాజెక్టుల ద్వారా వేలాది మంది స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని, రాయలసీమ ప్రాంతం ఒక ప్రధాన పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో నిలపాలన్న కూటమి ప్రజా ప్రభుత్వ ఉక్కు సంకల్పానికి ఈ స్టీల్ ప్లాంట్ నిదర్శనమని లోకేశ్ అభివర్ణించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'తో రాష్ట్రాన్ని మళ్లీ ప్రగతి పథంలో నిలుపుతామని ఆయన స్పష్టం చేశారు.ం

## బీఆర్ఎస్ అప్పులు రూ.8.21 లక్షల కోట్లు కాదా?

మొదటిపేజీ తరువాయి - విక్రమార్క ఘాటు ఆరోపణలు చేశారు. బీఆర్ఎస్ హయాంలో భారీ అప్పులు చేశారని అన్నారు. అప్పులపై కేసీఆర్, హరీశ్ రావు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి హరీశ్ రావు తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని భట్టి మండిపడ్డారు. సచివాలయంలో మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న అప్పులు, ఆర్థిక వ్యవహారాలపై వివరాలు వెల్లడించారు. తమ తప్పులను కప్పిపుచ్చుకునేందుకే కేటీఆర్, హరీశ్ రావు ఎదురుదాడి చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో మొత్తం రూ. 8.21 లక్షల కోట్ల అప్పులు చేసినట్లు భట్టి తెలిపారు. ఇందులో చెల్లించకుండా వదిలేసిన బకాయిలు కూడా ఉన్నాయని చెప్పారు. పదేళ్ల పాలన అబద్ధాల పునాదులపై సాగిందని విమర్శించారు. ఈ భారీ అప్పులపై మాజీ సీఎం కేసీఆర్ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ అప్పుల కారణంగా రెండున్నరేళ్లలో అసలు, వడ్డీలు కలిపి రూ. 2,08,061 కోట్లు చెల్లించాల్సి వచ్చిందని భట్టి చెప్పారు. అయినప్పటికీ సంక్షేమ పథకాలను ఆపలేదన్నారు. అధిక వడ్డీ అప్పులను రీస్ట్రక్చరింగ్ చేయడం వల్ల వార్షిక వడ్డీ భారం రూ. 34 వేల కోట్ల నుంచి రూ. 11 వేల కోట్లకు తగ్గిందని వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో సింగరేణిని సంక్షోభంలోకి నెట్టిందని భట్టి ఆరోపించారు. కొత్త కోల్ బ్లాకులు తీసుకురాలేదని విమర్శించారు. బొగ్గు మాయం ఆరోపణలపై ఇప్పటికే సింగరేణి విజిలెన్స్ విచారణకు ఆదేశాలు ఇచ్చామని చెప్పారు. కొత్త కోల్ బ్లాకుల కోసం కేంద్రంతో చర్చలు కొనసాగుతున్నాయని తెలిపారు.

## అప్పుల లెక్కల్లో పొంతన లేదు

మొదటిపేజీ తరువాయి - పెద్దల మధ్యే లెక్కల్లో పొంతన లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్రంగా విమర్శించారు. సంగారెడ్డిలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అధ్యక్షతన 'ఎస్ఐఆర్'పై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పడిన తర్వాత రాష్ట్రం చేసిన అప్పు రూ. 1,77,058 కోట్లు అని మంత్రి జూపల్లి కృష్ణారావు స్వయంగా తనకు లేఖ రాశారని తెలిపారు. అయితే, ఇదే అంశంపై నాలుగు నెలల క్రితం అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం చేసిన అప్పు రూ. 3,45,294 కోట్లు అని చెప్పారని ఆయన గుర్తుచేశారు. ఒకే ప్రభుత్వంలోని మంత్రి ఒక లెక్క, ముఖ్యమంత్రి మరో లెక్క చెప్పడం గందరగోళానికి దారితీస్తోందని హరీశ్ రావు అన్నారు. అప్పుల విషయంలో ప్రభుత్వ పెద్దలు పరస్పర విరుద్ధ ప్రకటనలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఈ లెక్కల్లో ఏది నిజమో ప్రభుత్వం స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## పాకిస్థాన్‌లో ఘోర బస్సు ప్రమాదం 40 మంది మృతి

మొదటిపేజీ తరువాయి - తీవ్రంగా గాయపడ్డారు. బలూచిస్థాన్, ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్సుల సరిహద్దులోని షెరనీ జిల్లాలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. క్వెట్టా నుంచి పెషావర్‌కు వెళుతున్న ఈ ప్రయాణికుల బస్సు, దానా సర్ ప్రాంతంలోని పర్వత రహదారిపై ప్రయాణిస్తుండగా ఉదయం 8 గంటల సమయంలో ప్రమాదానికి గురైంది. బస్సులో సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించడం, బ్రేకులు విఫలం కావడం వల్లే ఈ ఘోరం జరిగిందని అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. ప్రమాదకరమైన మలుపు వద్ద డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో బస్సు ఒక్కసారిగా లోయలోకి దూసుకెళ్లింది. ప్రారంభంలో ఈ బస్సు 36 మంది ప్రయాణికులతో బయలుదేరినప్పటికీ, మార్గమధ్యంలో మొరాయించిన మరో వాహనంలోని ప్రయాణికులను కూడా ఎక్కించుకోవడంతో మొత్తం ప్రయాణికుల సంఖ్య 48కి చేరింది. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే '1122' అత్యవసర సిబ్బంది, స్థానిక అధికారులు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం సమీపంలోని జోబ్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘోర ప్రమాదంపై బలూచిస్థాన్ ముఖ్యమంత్రి సర్ఫరాజ్ బుగ్తీ ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించగా, పాక్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ఎస్ఐఆర్ నిలిపేయండి.. సుప్రీంకోర్టుకు విపక్షాల వినతి

మొదటిపేజీ తరువాయి - చేశారు. ఎన్నికల ప్రక్రియలో ప్రజల అసలు తీర్పు ప్రతిబింబించడం లేదని ఆరోపించారు. స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల సూత్రాలు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియ రాజకీయ ఉద్దేశాలతో జరుగుతోందని విపక్షాలు ఆరోపించాయి. సరైన పత్రాలు లేని పేదలు, దళితులు, ఆదివాసీలు, మైనారిటీల ఓటు హక్కు ప్రమాదంలో పడుతోందని పేర్కొన్నాయి. లక్షలాది మంది నిజమైన ఓటర్లు జాబితాల నుంచి తొలగింపునకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశాయి. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో 27 లక్షల మంది ఓటర్ల పేర్లు తొలగించారని లేఖలో పేర్కొన్నారు. 'లాజికల్ డిస్క్రిపెన్సీస్' పేరుతో ఈ తొలగింపులు జరిగాయని తెలిపారు. ఒక న్యాయ ట్రైబ్యునల్ పరిశీలించిన 1,777 కేసుల్లో 1,717 తొలగింపులు తప్పుగా జరిగాయని గుర్తించినట్లు వెల్లడించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై కూడా ప్రజల్లో అనుమానాలు పెరుగుతున్నాయని విపక్షాలు తెలిపాయి. అవసరమైతే బ్యాలెట్ పేపర్ విధానాన్ని తిరిగి పరిశీలించాలని సూచించాయి. దీనిపై విస్తృత ప్రజా చర్చ జరగాలని కోరాయి. సీబీఐ, ఈడీ, ఎన్ఐఏ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలను విపక్షాలపై రాజకీయ అస్త్రాలుగా ఉపయోగిస్తున్నారని ఆరోపించాయి. ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసేలా వ్యవస్థలను వినియోగిస్తున్నారని పేర్కొన్నాయి. రాజ్యాంగ పరిరక్షణ బాధ్యత సుప్రీంకోర్టుదేనని లేఖలో పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు తక్షణ జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని సుప్రీంకోర్టును కోరారు.

# జగన్ పై చంద్రబాబు ఫైర్

మొదటిపేజీ తరువాయి - మాట్లాడటం దారుణమని అన్నారు. మొన్న మావిగన్ అన్నారు, నిన్న విజయవాడ అంటున్నారు... రేపు ఏమంటారో అంటూ చంద్రబాబు విమర్శించారు. ఇలాంటి మతిస్థిమితం లేని మాటలు, రాజకీయాలను తన జీవితంలో మొదటిసారి చూస్తున్నానని అన్నారు. తాము విశ్వసనీయతతో కూడిన రాజకీయం చేస్తామని, ఇచ్చిన మాటకు కట్టుబడి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఒకవైపు రాజధానిపై గందరగోళం సృష్టిస్తుంటే, తాము మాత్రం రాయలసీమ ప్రజల దశాబ్దాల కలను నిజం చేస్తూ స్టీల్ ప్లాంట్ పనులను ప్రారంభించి చేసి చూపిస్తున్నామని అన్నారు. కడప జిల్లా జమ్మలమడుగులో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో, రాయలసీమ ప్రజల చిరకాల వాంఛ అయిన జేఎస్‌డబ్ల్యూ రాయలసీమ స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జేఎస్‌డబ్ల్యూ గ్రూప్ చైర్మన్ సజ్జన్ జిందాల్, కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ, రాష్ట్ర మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

### సరిగ్గా 24 నెలల్లో పూర్తి చేస్తాం

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో 2019, 2023 సంవత్సరాల్లో రెండుసార్లు ఇదే స్టీల్ ప్లాంట్‌కు మోసపూరిత శంకుస్థాపనలు చేశారని, కనీసం తట్ట మట్టి కూడా తీయలేదని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని అడ్డంకులను తొలగించి, పనులను ప్రారంభించామని తెలిపారు. "ఈరోజు జూలై 3వ తేదీ. ఈ డేట్ రాసి పెట్టుకోండి. సరిగ్గా 24 నెలల్లో, అంటే 2026 జూలై 3వ తేదీ నాటికి ఈ ప్లాంట్ నిర్మాణం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. ఇది మా ప్రభుత్వ నిబద్ధత" అని చంద్రబాబు సభాముఖంగా హామీ ఇచ్చారు.

రూ.36,700 కోట్ల పెట్టుబడి.. గ్రీన్ స్టీల్ ప్రత్యేకత

ఈ ప్రాజెక్టు వివరాలను వెల్లడిస్తూ, మొత్తం రూ. 36,700 కోట్ల పెట్టుబడితో ఈ కర్మాగారం రూపుదిద్దుకోనుందని తెలిపారు. మొదటి దశలో రూ. 4,500 కోట్లు, రెండో దశలో రూ. 11,850 కోట్లు ఉక్కు కర్మాగారంపై వెచ్చించనుండగా, ప్లాంట్‌కు అవసరమైన సౌర విద్యుత్ కోసం మరో రూ. 20,350 కోట్లు పెట్టుబడిగా పెట్టనున్నారని వివరించారు. ఈ ప్లాంట్ ద్వారా రెండు దశల్లో 2 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి జరుగుతుందని అన్నారు. దేశంలోనే తొలిసారిగా పూర్తిగా గ్రీన్ ఎనర్జీతో 'గ్రీన్ స్టీల్' ఉత్పత్తి చేసే కర్మాగారం మన రాయలసీమలో రావడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు కోసం ప్రభుత్వం 1100 ఎకరాల భూమిని కేటాయించిందని, గండికోట జలాశయం నుంచి 2 టీఎంసీల నీటిని, జాతీయ రహదారి, రైల్వే లైన్ కనెక్టివిటీని కల్పిస్తున్నామని తెలిపారు.

### రాయలసీమ రాత మార్చే బాధ్యత నాది

"రాయలసీమను రాళ్ల సీమగా కానివ్వను, రత్నాల సీమగా మార్చి చూపిస్తా" అని చంద్రబాబు పునరుద్ఘాటించారు. జేఎస్‌డబ్ల్యూ ప్లాంట్‌తో ఈ ప్రాంతం ఉక్కుకు కేంద్రంగా మారుతుందని, విశాఖతో పాటు రాయలసీమ కూడా ఉక్కు ఉత్పత్తిలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. కేవలం స్టీల్ ప్లాంటే కాకుండా ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్, స్పేస్ టెక్నాలజీ, గ్రీన్ ఎనర్జీ, గోల్డ్ మైనింగ్ వంటి అనేక పరిశ్రమలతో ఈ ప్రాంత ముఖచిత్రాన్నే మార్చేస్తామని భరోసా ఇచ్చారు. ప్రపంచానికే ఆదర్శంగా రూ. 1 లక్ష కోట్లతో గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌ను ఆగస్టు 15లోగా మదనపల్లిలో ప్రారంభిస్తామని ప్రకటించారు.

'వన్ ఫ్యామిలీ, వన్ ఆంత్రప్రెన్యూర్' లక్ష్యంతో యువతకు, రైతులకు అవసరమైన శిక్షణ, రుణాలు అందించి పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. బళ్లారిలోని జేఎస్‌డబ్ల్యూ ప్లాంట్ కంటే పెద్ద యూనిట్‌గా రాయలసీమ ప్లాంట్‌ను తీర్చిదిద్దాలని సజ్జన్ జిందాల్‌ను కోరినట్లు చంద్రబాబు వెల్లడించారు.

### ఆడవాళ్ల జోలికొస్తే ఊరుకునేది లేదు!

రాష్ట్రంలో పెట్టుబడులు రావాలంటే శాంతిభద్రతలు అత్యంత ముఖ్యమని చంద్రబాబు అన్నారు. గత ఐదేళ్లలో గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లతో రౌడీయిజం పెరిగిపోయిందని, పోలీసులపై దాడులు జరిగాయని ఆరోపించారు. తమ ప్రభుత్వం శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, మహిళల జోలికి వస్తే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. వివేకా హత్య కేసును ప్రస్తావిస్తూ, హింసతో, నేరాలతో చేసే రాజకీయాలు ప్రజలకు మంచి చేయవని, అలాంటి వాటికి చరమగీతం పాడతామని అన్నారు. ఈ చారిత్రాత్మక ప్రాజెక్టుతో రాయలసీమ పారిశ్రామికీకరణ ఇక ఆగదని, ఈ ప్రాంతాన్ని దేశంలోనే అగ్రగామి పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దే వరకు విశ్రమించబోమని చంద్రబాబు స్పష్టం చేశారు.

# పేదల ఆర్థిక భరోసా సీఎం రిలీఫ్ ఫండ్

మొదటిపేజీ తరువాయి - ఖరీదైన వైద్య చికిత్సలు, రోడ్డు ప్రమాదాలు, ప్రకృతి వైపరీత్యాలు లేదా ఇతర అనుకోని విపత్తుల కారణంగా తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదలకు ఈ నిధి ద్వారా ప్రభుత్వం సాయం అందిస్తుంది. ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని చికిత్సలు లేదా ఆరోగ్యశ్రీ పరిమితిని మించిన ఖర్చులు వచ్చిన సందర్భాల్లో కూడా అర్హత ఉన్నవారు సీఎం రిలీఫ్ ఫండ్‌ను వినియోగించుకోవచ్చు. ఈ పథకం కింద సాధారణంగా దారిద్ర్యరేఖకు దిగువన (బీపీఎల్) ఉన్న కుటుంబాలు, తెల్ల రేషన్ కార్డు కలిగిన వారు లేదా ప్రభుత్వం నిర్దేశించిన ఆదాయ ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న పేదలు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుంది. చికిత్స కోసం లక్షల్లో ఖర్చు అయ్యే పరిస్థితుల్లో ఈ నిధి ఎంతో ఉపయోగపడుతుంది.

**సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సాయం ఎలా లభిస్తుంది?**

**సీఎంఆర్ఎఫ్‌లో ప్రధానంగా రెండు విధానాల ద్వారా ఆర్థిక సహాయం అందుతుంది.**

రీఇంబర్స్‌మెంట్ రోగి ముందుగా ఆసుపత్రిలో స్వంతంగా ఖర్చు చేసి చికిత్స పొందిన తర్వాత సంబంధిత బిల్లులు, వైద్య పత్రాలు సమర్పిస్తే, పరిశీలన అనంతరం ప్రభుత్వం అర్హత మేరకు కొంత మొత్తాన్ని తిరిగి చెల్లిస్తుంది.

లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ఓసీ): రోగి ఆసుపత్రిలో చేరే సమయంలో ఆసుపత్రి ఇచ్చిన చికిత్స అంచనా వ్యయ బిల్లును ఆధారంగా తీసుకుని ప్రభుత్వం ఆసుపత్రికి నేరుగా హామీ పత్రం జారీ చేస్తుంది. దీంతో రోగి నుంచి ముందస్తు చెల్లింపులు తీసుకోకుండా చికిత్స అందించే అవకాశం ఉంటుంది.

**దరఖాస్తుకు అవసరమైన పత్రాలు**

దరఖాస్తు చేసుకునే ముందు కొన్ని కీలక పత్రాలు సిద్ధంగా ఉంచాలి. రోగి, దరఖాస్తుదారుడి ఆధార్ కార్డులు, తెల్ల రేషన్ కార్డు లేదా ఆదాయ ధ్రువీకరణ పత్రం, ఆసుపత్రి డిశ్చార్జ్ సమ్మరీ, ఫైనల్ మెడికల్ బిల్లులు లేదా ఎల్ఓసీ కోసం ఎస్టిమేషన్ బిల్లు, ఎక్స్‌రే, స్కాన్, బయాప్సీ వంటి ల్యాబ్ రిపోర్టులు, రోగి బ్యాంక్ ఖాతా వివరాలు ఉన్న పాస్‌బుక్ జిరాక్స్, పాస్‌పోర్ట్ సైజు ఫోటోతో పాటు స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ లేదా మంత్రి సిఫార్సు లేఖ అవసరం.

**తెలంగాణలో దరఖాస్తు విధానం**

తెలంగాణ ప్రభుత్వం దరఖాస్తు ప్రక్రియను పూర్తిగా ఆన్‌లైన్‌కు అనుసంధానించింది. దరఖాస్తుదారులు అధికారిక తెలంగాణ సీఎంఆర్ఎఫ్ పోర్టల్ లేదా సమీప మీసేవ కేంద్రం ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. అవసరమైన పత్రాలతో పాటు స్థానిక ఎమ్మెల్యే లేదా మంత్రి సిఫార్సు లేఖను కూడా జతచేయాలి. అనంతరం ముఖ్యమంత్రి కార్యాలయం అధికారులు దరఖాస్తును పరిశీలించి అర్హత నిర్ధారించిన తర్వాత నేరుగా లబ్ధిదారుడి బ్యాంక్ ఖాతాలో నిధులు జమ చేస్తారు లేదా చెక్కు రూపంలో సాయం అందజేస్తారు.

**ఆంధ్రప్రదేశ్‌లో దరఖాస్తు ఎలా?**

ఆంధ్రప్రదేశ్‌లో ఆన్‌లైన్‌తో పాటు ఆఫ్‌లైన్ విధానం కూడా అందుబాటులో ఉంది. ముందుగా అధికారిక ఏపీ సీఎంఆర్ఎఫ్ పోర్టల్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసి పూర్తిగా నింపాలి. అనంతరం అవసరమైన అన్ని పత్రాలు, స్థానిక ఎమ్మెల్యే లేదా మంత్రి సిఫార్సు లేఖను జతచేసి అమరావతి వెలగపూడిలోని సచివాలయం బ్లాక్-1లో ఉన్న సీఎం కార్యాలయంలో సమర్పించవచ్చు. లేదా స్థానిక ఎమ్మెల్యే కార్యాలయానికి అందజేస్తే వారు సీఎం కార్యాలయానికి పంపిస్తారు. అధికారులు పరిశీలన పూర్తిచేసిన తర్వాత అర్హులైన వారికి సాయం మంజూరు చేస్తారు. దరఖాస్తు పురోగతిని అధికారిక పోర్టల్‌లో ఆన్‌లైన్ ద్వారా ట్రాక్ చేసుకునే అవకాశం కూడా ఉంది.

**ఏయే సమస్యలకు సీఎం రిలీఫ్ ఫండ్ వర్తిస్తుంది?**

సీఎంఆర్ఎఫ్ ప్రధానంగా ప్రాణాపాయ పరిస్థితులు, అత్యంత ఖరీదైన వైద్య చికిత్సలు, తీవ్రమైన ప్రమాదాలు, ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన వారికి వర్తిస్తుంది. వైద్య చికిత్సల్లో గుండె శస్త్రచికిత్సలు, బైపాస్, స్టెంట్ అమరిక, గుండె మార్పిడి, క్యాన్సర్‌కు కీమోథెరపీ, రేడియేషన్, శస్త్రచికిత్సలు, కిడ్నీ డయాలసిస్, కిడ్నీ మార్పిడి, లివర్ ట్రాన్స్‌ప్లాంట్, బ్రెయిన్ ట్యూమర్ ఆపరేషన్లు, పక్షవాతం చికిత్స, తీవ్రమైన ప్రమాదాల తర్వాత అవసరమయ్యే ప్లాస్టిక్ సర్జరీలు, మేజర్ ఆపరేషన్లు, అలాగే ఐసీయూ, వెంటిలేటర్ చికిత్సల వల్ల భారీగా అయ్యే ఖర్చులకు ఆర్థిక సాయం లభించే అవకాశం ఉంటుంది. అదేవిధంగా రోడ్డు ప్రమాదాలు, అగ్నిప్రమాదాలు, విద్యుత్ షాక్, పరిశ్రమల్లో జరిగిన ప్రమాదాలు, నీటిలో మునిగి మరణించిన ఘటనలు వంటి సందర్భాల్లో కూడా అర్హత మేరకు సహాయం అందుతుంది. ప్రకృతి వైపరీత్యాలైన వరదలు, తుఫానులు, భూకంపాలు, కొండచరియలు విరిగిపడటం, పిడుగుపాటుతో ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం జరిగిన కుటుంబాలు కూడా ఈ పథకం ద్వారా ఆర్థిక సహాయం పొందవచ్చు. కుటుంబంలో సంపాదించే వ్యక్తి ఆకస్మిక మరణం లేదా అగ్నిప్రమాదం వంటి కారణాలతో జీవనోపాధి పూర్తిగా దెబ్బతిన్న కుటుంబాలు కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది.

## ప్రధాని మోదీకి 'చిన్న చెల్లెలు' వచ్చింది!

మొదటిపేజీ తరువాయి - చేరుతున్నాయి. కేవలం అధికారిక చర్చలకే పరిమితం కాకుండా, ఇరు దేశాల అధినేతల మధ్య నెలకొన్న బలమైన వ్యక్తిగత అనుబంధానికి నిదర్శనంగా నిలిచి ఒక అరుదైన సన్నివేశం న్యూఢిల్లీలో ఆవిష్కృతమైంది. జపాన్ ప్రధానమంత్రి సనాయ్ తకాయిచిని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎంతో ఆత్మీయంగా తన 'చెల్లెలు' అని సంబోధించారు. న్యూఢిల్లీ వేదికగా జరిగిన 16వ భారత్-జపాన్ వార్షిక శిఖరాగ్ర సదస్సు సందర్భంగా ఈ ఆసక్తికర సంభాషణ చోటుచేసుకుంది. హైదరాబాద్ హౌస్‌లో నిర్వహించిన సమావేశంలో, దివంగత మాజీ ప్రధాని షింజో అబేను తాను సొంత అన్నయ్యలా భావించేదాన్నని తకాయిచి గుర్తుచేసుకున్నారు. అబేకు ప్రధాని మోదీ అత్యంత సన్నిహితులు కావడంతో, తనూ ఆయనను అదే దృష్టితో చూస్తున్నానని ఆమె పేర్కొన్నారు. దీనికి స్పందించిన మోదీ, ఆమెను 'చిన్న చెల్లెలు' అని సంబోధించారు. ఈ అనుబంధంతోనే ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళతామని ఇరు నేతలు ఆకాంక్షించారు. జపాన్ తొలి మహిళా ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తకాయిచి భారత్‌లో జరిపిన తొలి అధికారిక పర్యటన ఇది. ఈ పర్యటనలో భాగంగా ఇరు దేశాల మధ్య చరిత్రాత్మక ఒప్పందాలు కుదిరాయి. ముఖ్యంగా రక్షణ రంగంలో సంయుక్త అభివృద్ధి కోసం తొలిసారిగా ఒప్పందం కుదుర్చుకున్నారు. ఆర్థిక, ఇంధన భద్రతపై ఒక స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను ఆవిష్కరించడంతో పాటు, రానున్న పదేళ్లలో జపాన్ నుంచి 10 ట్రిలియన్ యెన్ల పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. ఈ సదస్సు ఇరు దేశాల మధ్య నెలకొన్న ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యంలో ఒక నూతన అధ్యాయానికి నాంది అని ప్రధాని మోదీ అభివర్ణించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సెమీకండక్టర్లు, ఇంధన రంగాల్లో పరస్పర సహకారంపై ఇరువురు నేతలు సుదీర్ఘంగా చర్చించారు. స్వేచ్ఛాయుతమైన, నియమ నిబంధనలతో కూడిన ఇండో-పసిఫిక్ ప్రాంతం కోసం కలిసి పనిచేయాలని ఇరు దేశాల అధినేతలు నిర్ణయించారు.

## ఇన్నాళ్లూ ఖమేనీ భౌతిక కాయాన్ని ఎలా భద్రపరిచారో తెలుసా?

దృష్ట్యా ఇప్పటి వరకు పార్థివ దేహాన్ని కోల్డ్ స్టోరేజ్‌లో భద్రపరిచారు. తాజాగా కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి రావడంతో, వారం రోజుల పాటు సాగే ఈ అంతిమ యాత్ర కోసం ఇరాన్ ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేసింది. జూలై 9న ఆయన స్వస్థలమైన మషద్‌లో ఖననం నిర్వహించనున్నారు. ఖమేనీ శవపేటిక శుక్రవారం నాటికి టెహ్రాన్‌లోని గ్రాండ్ మొసల్లా ప్రార్థనా సముదాయానికి చేరుకుంది. మూడు రోజుల పాటు ఇక్కడ ప్రజలు, ఉన్నతాధికారులు, సైనిక సిబ్బంది మరియు విదేశీ ప్రతినిధుల సందర్శనార్థం భౌతికకాయాన్ని ఉంచుతారు. ఆ తర్వాత పవిత్ర నగరం ఖోమ్‌లోనూ, ఇరాక్‌లోని నజాఫ్, కర్బలాల్లోనూ సంతాప కార్యక్రమాలు నిర్వహించి, చివరగా జూలై 9న మషద్‌లోని ఇమామ్ రెజా పుణ్యక్షేత్రంలో అంత్యక్రియలు పూర్తి చేస్తారు. ఈ కార్యక్రమాల్లో కోట్లాది మంది పాల్గొంటారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇస్లామిక్ సంప్రదాయాల ప్రకారం మరణించిన వారి శవాన్ని 24 గంటలలోపే ఖననం చేయాలి, అలాగే రసాయనాలతో ఎంబామింగ్ చేయడం కూడా నిషేధం. అయితే, ప్రస్తుత యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో ఇరాన్ అధినేత ఖమేనీ మృతదేహం విషయంలో మినహాయింపు తీసుకున్నారు. ఆయన పార్థివదేహాన్ని, ఆయన కుటుంబ సభ్యుల మృతదేహాలతో పాటు ఫోరెన్సిక్ మార్చురీలోని రిఫ్రిజిరేటెడ్ కోల్డ్ స్టోరేజ్‌లో (ఫ్రీజింగ్) భద్రపరిచారు. యుద్ధం వంటి అత్యవసర సమయాల్లో ఖననం ఆలస్యం కావడానికి షియా ధార్మిక నియమాల్లో ప్రత్యేక మినహాయింపు ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ అంతిమ యాత్ర ద్వారా దేశ ఐక్యతను, శక్తిని ప్రపంచానికి చాటిచెప్పాలని ఇరాన్ భావిస్తోంది. ప్రజలు ఈ యాత్రలో పెద్దఎత్తున తరలిరావాలని అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్, పార్లమెంట్ స్పీకర్ పిలుపునిచ్చారు. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, చైనా, భారత్ సహా పలు దేశాల ప్రతినిధులు ఈ కార్యక్రమాలకు హాజరవుతున్నారు. అయితే, భద్రతా కారణాల దృష్ట్యా ఖమేనీ వారసుడిగా నియమితులైన నూతన సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ ఈ కార్యక్రమాలకు దూరంగా ఉండే అవకాశం ఉంది.

## మేము సంపాదిస్తే తప్పేంటి?.. క్రిప్టో వివాదంపై నోరు విప్పిన ట్రంప్

మొదటిపేజీ తరువాయి - వెల్లడి పత్రాల ప్రకారం.. 2025 ఒక్క సంవత్సరంలోనే ట్రంప్ కుటుంబానికి చెందిన క్రిప్టో సంస్థలు ఏకంగా 1.4 బిలియన్ డాలర్లకు పైగా (సుమారు రూ. 11,600 కోట్లు) ఆదాయాన్ని ఆర్జించాయి. ట్రంప్ తన మొత్తం వార్షిక ఆదాయం 2.2 బిలియన్ డాలర్లుగా చూపించగా.. అందులో సగానికి పైగా క్రిప్టో ద్వారానే రావడం గమనార్హం.



ఆదాయం ఎక్కడి నుంచి వచ్చింది?

వరల్డ్ లిబర్టీ ఫైనాన్షియల్: ట్రంప్ కుమారులు ఎరిక్, డొనాల్డ్ ట్రంప్ జూనియర్లతో కలిసి ప్రారంభించిన ఈ క్రిప్టో ప్లాట్‌ఫాం గవర్నెన్స్ టోకెన్ల విక్రయం ద్వారా 500 మిలియన్ డాలర్లకు పైగా లాభాలు వచ్చాయి.

సీఐసీ డిజిటల్ ఎల్ఎల్‌సీ: ట్రంప్ పేరుతో నడిచే 'మి=ఖఫీూ' మీమ్‌కాయిన్ లైసెన్సింగ్, ఫీజుల ద్వారా ఈ సంస్థ ఏకంగా 600 మిలియన్ డాలర్ల పైగా ఆర్జించింది.

ట్రంప్ ఏమన్నారంటే?

ప్రముఖ అంతర్జాతీయ మీడియా సంస్థ 'సీఎన్‌బీసీ'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యవహారంపై స్పందించారు. తనకు ఈ వ్యాపారాల కచ్చితమైన లాభాల గణాంకాలు తెలియకపోయినప్పటికీ.. ఇవన్నీ చట్టబద్ధమైన వ్యాపారాలేనని ఆయన తేల్చి చెప్పారు. "ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో చైనాతో పోటీ పడుతున్నట్లే.. క్రిప్టో రంగంలోనూ అమెరికా అగ్రస్థానంలో నిలవాలనేది నా వ్యూహం. ఇందులో ఎలాంటి ప్రయోజనాల ఘర్షణ లేదు" అని ట్రంప్ స్పష్టం చేశారు. ఈ వ్యాపారాలను తన కుమారులు స్వతంత్రంగా చూసుకుంటున్నారని వైట్ హౌస్ సైతం సమర్థించుకుంది.

మద్దతుదారుల మునక.. నిపుణుల ఆందోళన

ఈ వ్యవహారంపై అమెరికాలో పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ట్రంప్‌ను నమ్మి ఆయన బ్రాండ్ ఉన్న క్రిప్టో కాయిన్స్ కొనుగోలు చేసిన వేలాది మంది రిటైల్ ఇన్వెస్టర్లు (ముఖ్యంగా ట్రంప్ రాజకీయ మద్దతుదారులు) ఘోరంగా నష్టపోయారు. ప్రారంభంలో ఈ కాయిన్స్ అమ్మిన ట్రంప్ సంస్థలు లాభాలు గడించగా, ప్రస్తుతం మెజారిటీ ఇన్వెస్టర్ల క్రిప్టో వాలెట్లు భారీ నష్టాల్లో ఉన్నట్లు నివేదికలు చెప్తున్నాయి. మరోవైపు, క్రిప్టో రంగాన్ని ప్రభావితం చేసే నిర్ణయాలు తీసుకునే అధికారంలో ఉన్న దేశాధ్యక్షుడే.. స్వయంగా ఆయా కాయిన్స్ ద్వారా లాభాలు పొందడం నైతికంగా తప్పని నైతిక విశ్లేషకులు, డెమొక్రాట్ పార్టీ నేతలు మండిపడుతున్నారు.

# రైతులు పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలి

వర్షాభావ పరిస్థితుల్లో కంది పంటకు పుడిమందు పిచికారీ చేయాలి



**తుగ్గలి, జూలై 3 ( ప్రభ మనం న్యూస్):** మండలంలోని రైతులందరూ తమ పంటల నమోదును తప్పనిసరిగా చేయించుకోవాలని వ్యవసాయ అధికారి సురేష్ బాబు సూచించారు. శుక్రవారం రాంపల్లి గ్రామంలోనే కంది పంటను ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పథకాలు, పంటల బీమా, పెట్టుబడి సాయం తదితర ప్రయోజనాలు పొందేందుకు పంట నమోదు ఎంతో ముఖ్యమని తెలిపారు. అలాగే ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో కంది సాగు చేసిన రైతులు పంటను బెట్ట ప్రభావం నుంచి కొంతవరకు కాపాడేందుకు తగిన యాజమాన్య చర్యలు చేపట్టాలని సూచించారు. ఇందుకోసం 13:0:45 ఎరువును ఎకరానికి ఒక కిలోగ్రాము చొప్పున, పావు లీటర్ నానో యూరియాతో కలిపి ఆకులపై పిచికారీ చేస్తే బెట్ట ప్రభావం కొంత మేర తగ్గే అవకాశం ఉందని తెలిపారు. రైతులు సమీప వ్యవసాయ సిబ్బందిని సంప్రదించి వారి సూచనల మేరకు పంట సంరక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు తెలిపారు.

# లవ్ జర్నీ వెబ్ సిరీస్ మూవీ ప్రజలు మన్ననలు పొందాలి

లవ్ జర్నీ పోస్టర్ ను విడుదల చేసిన సినీ ప్రొడ్యూసర్ జగదీష్




**మంత్రాలయం , జూలై 3,మనం న్యూస్ ;-** త్వరలో యూట్యూబ్ లో వస్తున్న లవ్ జర్నీ వెబ్ సిరీస్ మూవీ ని ప్రజలు అదరించి విజయం అందించాలని సినీ ప్రొడ్యూసర్ రుపా జగదీష్ అన్నారు. శుక్రవారం స్థానిక రాయర విలాస్ లాడ్జీలో వెబ్ సిరీస్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సినిమాలో హీరో హీరోయిన్ లుగా వినోద్ రెడ్డి, మేఘన రెడ్డి లు నటిస్తున్నారని అయితే వారి నిజ జీవితంలో జరిగిన ప్రేమ కథనే నేను వ్రాసినట్టు తెలిసిందన్నారు. కేవలం పది రోజుల్లో మూవీని పూర్తి చేసినట్లు తెలిపారు. పూరీ జగన్నాథ్ గారి దగ్గర పని చేసిన డైరెక్టర్ సోనూ శివం భార్య భర్త లైన మమ్మల్ని తెరపైకి తేవడానికి కృషి చేశారని హీరో వినోద్ రెడ్డి తెలిపారు. ఎన్నో కట్టుబాట్లతో ఇంటికే పరిమితం చేసే కాలంలో అత్త మామలైన యశోద నాగిరెడ్డి లు తనను ప్రోత్సహించినట్లు హీరోయిన్ మేఘనారెడ్డి తెలిపారు. హీరో తండ్రి సినీ ప్రొడ్యూసర్ నాగిరెడ్డి తో ఉన్న మంచి స్నేహం ఉన్న కారణంగా హీరో ను సినీ రంగంలోకి దింపామని వారి కుటుంబ సభ్యులతో సాన్నిహిత్యం ఉందని ముఖ్య అతిథిగా పాల్గొన్న రూపా జగదీష్ చెప్పారు. ఈ కార్యక్రమంలో కో ప్రొడ్యూసర్ వసంత కుమార్ విలన్ పాత్రధారి గురుతేజ ఇతర పాత్ర దారులు పాల్గొన్నారు.

# పదోన్నతి పొందిన అధికారులకు ఘన వీడ్కోలు



**తుగ్గలి, జూలై 3 ( ప్రభ మనం న్యూస్):** తుగ్గలి మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పదోన్నతి పొంది బదిలీపై వెళ్తున్న అధికారులకు ఘనంగా వీడ్కోలు పలికి సన్మానించారు. గ్రేడ్-2 పంచాయతీ డెవలప్మెంట్ అధికారి విజయకుమారి గ్రేడ్-1 పంచాయతీ డెవలప్మెంట్ అధికారిగా పదోన్నతి పొంది అవుకు మేజర్ పంచాయతీకి ఈవోగా బదిలీ కాగా, గ్రేడ్-5 పిడిఓగా పనిచేస్తున్న నాగేంద్ర నాయక్ గ్రేడ్-4 పిడిఓగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా ఎంపీడీవో విశ్వమోహన్, డిప్యూటీ ఎంపీడీవో శ్రీహరి, కార్యాలయ ఏవో మాలతి, పంచాయతీ డెవలప్మెంట్ అధికారులు, మండల పరిషత్ సిబ్బంది వారిద్దరిని శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేసి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో పిడిఓలు రాజు నాయక్, గోపాల్, నారాయణస్వామి, కార్తీక్, గీత, ముంతాజ్ బేగం, పార్వతి, కార్యాలయ సిబ్బంది శ్రీనివాసులు, విజయ్ కుమార్, అజయ్, శేఖర్, చెన్నప్ప తదితరులు పాల్గొన్నారు

# నేడు, రేపు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ

- ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాల సేకరణ
- ఓటర్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలి



**తుగ్గలి, జూలై 3 ( ప్రభ మనం న్యూస్):** మండలంలోని ప్రత్యేక సమగ్ర సవరణ 2026 కార్యక్రమాన్ని జూన్ 15 నుంచి జూలై 14 వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో భాగంగా జూలై 4 (శనివారం), జూలై 5 (ఆదివారం) ప్రత్యేకంగా ఇంటింటికీ ఓటరు వివరాల పరిశీలన చేపట్టనున్నట్లు తహసిల్దార్ ఎస్ రవి తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి ఇప్పటికే ఓటర్లకు అందజేసిన ఎన్యూమరేషన్ ఫారాలను తిరిగి సేకరిస్తారు అన్నారు. ఈ ప్రక్రియలో రాజకీయ పార్టీలు నియమించిన బూత్ స్థాయి ఏజెంట్లు సహకరించాలని, అలాగే ప్రతి ఓటరు అవసరమైన వివరాలు అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తహసిల్దార్ ఎస్. రవి కోరారు. ఓటరు జాబితాను మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందించే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో ప్రజలందరూ చురుకుగా పాల్గొని ఎన్నికల అధికారులకు పూర్తి సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు .

# ఘనంగా శ్రీగంగా పరమేశ్వరి గర్భగుడి ప్రారంభోత్సవం

## గుడిలో అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించిన గంగపుత్రులు

## అమ్మవారిని దర్శించుకున్న వైకాపా ఎమ్మెల్యే , టీడీపీ ఇన్చార్జ్





**మంత్రాలయం , జూలై 3,మనం న్యూస్ ;-** మంత్రాలయం మండల పరిధిలోని చెట్నెహళ్ళి గ్రామంలో నూతనంగా నిర్మించిన గంగా పరమేశ్వరి అమ్మవారి గర్భగుడి ప్రారంభం , విగ్రహా ప్రతిష్ట కార్యక్రమం గ్రామ గంగపుత్రులు అధ్వర్యంలో శుక్రవారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం అర్చకులు గంగపుత్రులు సంఘం పెద్దలు గర్భగుడికి ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. అనంతరం గర్భగుడిలో గంగా పరమేశ్వరి అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించి , ప్రత్యేక పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. గర్భగుడి , అమ్మవారి విగ్రహా ప్రతిష్టి ప్రారంభోత్సవం సందర్భంగా గ్రామ ప్రజలు వివిధ రకాల పిండి వంటలు చేసి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి , మొక్కులు తీర్చుకున్నారు. దీంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. శ్రీగంగా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న వైకాపా ఎమ్మెల్యే , టీడీపీ ఇన్చార్జ్ ;- మండల పరిధిలోని చెట్నెహళ్ళి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ గంగా పరమేశ్వరి గర్భగుడి ,విగ్రహ ప్రతిష్ట ప్రారంభోత్సవం సందర్భంగా గంగా పరమేశ్వరి అమ్మవారిని మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి , మంత్రాలయం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి ఎన్ రాఘవేంద్ర రెడ్డి , వైకాపా మండలాధ్యక్షులు భీంరెడ్డి వేరువేరు సమయాలలో వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ముందుగా అమ్మవారికి నారికేలలు సమర్పించి ప్రత్యేక పూజలు చేసే మొక్కలు తీర్చుకున్నారు. అనంతరం గంగపుత్రుల సంఘం సభ్యులు వారికి శాలువా కప్పి పూలమాలలు వేసి సన్మానించారు.

**భారీ బందోబస్తు ;** శ్రీ గంగా పరమేశ్వరి గర్భగుడి , విగ్రహా ప్రతిష్టి సందర్భంగా ప్రారంభోత్సవం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మంత్రాలయం సీఐ దస్తగిరి బాబు నేతృత్వంలో పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఆంజనేయులు , వెంకటేష్ ,ఎంపీటీసీ రామాంజి ,మంచాల సొసైటీ డైరెక్టర్ నాగేష్ , గంగపుత్రులు యూత్ నాయకులు ,మల్లి శివ రాము ఇతరులు ఉన్నారు

# పీజీఆర్ఎస్‌లో కుప్పలు కుప్పలుగా భూ సమస్యలపై అర్జీలు

హాస్టళ్లలో సీట్లు కల్పించాలని విద్యార్థుల వినతులు

ప్రతి అర్జీని పరిశీలించి పరిష్కరిస్తాం -- జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి







**తుగ్గలి, జూలై 3 ( ప్రభ మనం న్యూస్ ):**-మండల కేంద్రమైన తుగ్గలిలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో భూ సమస్యలకు సంబంధించిన అర్జీలు పెద్ద సంఖ్యలో వచ్చాయి. రైతులు తమ భూ వివాదాలు, పట్టాదారు పాస్‌బుక్స్, సర్వే, సరిహద్దు సమస్యలు తదితర అంశాలపై కుప్పలు కుప్పలుగా వినతిపత్రాలు అందజేశారు. అలాగే కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ), ఆశ్రమ పాఠశాలలు, ప్రభుత్వ హాస్టళ్లలో ప్రవేశాలు కల్పించాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీని సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా అధికారుల దృష్టికి తీసుకురావాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, ఆర్డీఓ ఓబులేసు, తహసీల్దార్ ఎస్. రవి, ఎంపీడీఓ విశ్వమోహన్, వ్యవసాయ అధికారి సురేష్ బాబు, డిప్యూటీ ఎంపీడీఓలు పి. శ్రీహరి, మారుతి ప్రసాద్, ఏపీడీ దాసరి లక్ష్మన్న, ఏపీఓ రామకృష్ణ, ఈసీ రాజశేఖర్, ఏఈలు వెంకటేశ్వర్లు, మయాంక, సుజాత, ధర్మేంద్ర తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఇంటింటి సర్వే ఎక్కడ...?

- ఎన్నికల నిబంధనలకు తూట్లు
- ఓటర్లకు అందని ఎన్యుమరేషన్ ఫారాలు
- బీఎల్ వోలు తప్పనిసరిగా ఇంటింటికి వెళ్లాలి
- ఎన్యుమరేషన్ ఫారాలను ప్రతి కుటుంబానికి అందించాలి
- గ్రామాల్లో దండోరా వేయాలి. గ్రామసభలు నిర్వహించాలి.
- 2002,2025 సచివాలయాల్లో ప్రదర్శించాలి
- రాజకీయ పార్టీల బూత్ ఏజెంట్లతో సమన్వయంతో ముందుకు వెళ్లాలి
- సమన్వయ లోపం- బిఎల్వోలు సచివాలయాలకే పరిమితం




**పెద్దకడబూరు జులై 03,ప్రభ మనం,న్యూస్:** గ్రామాల్లో దండోరా వేయకపోవడం,గ్రామసభలు నిర్వహించకపోవడంతో 'సర్ పై పెద్దకడబూరు మండలం గ్రామీణ ప్రజలకు అవగాహన లేకుండా పోయిందని స్థానికులు చెబుతున్నారు. 2002,2025 సంవత్సరాల ఓటరు జాబితాలను సచివాల యాల్లో ప్రదర్శించాల్సి ఉన్నప్పటికీ,గ్రామాలలో ఈ ప్రక్రియ కూడా జరగడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## ఓటుకు దూరం

మండలం గ్రామాలలో ఉన్న రైతులు ఉదయం నుంచే పొలాలకు వెళ్లిపోతున్నారు. మరికొందరు కూలీ పనుల కోసం వెళ్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు తమ కార్యాలయాలకు హాజరవుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఇంటింటికి వెళ్లి ఫారాలు అందించకుండా కేవలం సచివాలయాల్లో ఉంచితే పెద్ద ఎత్తున అర్హులైన ఓటర్లు ప్రక్రియకు దూరమయ్యే ప్రమాదం ఉందని గ్రామీణ ప్రజలు తెలియజేస్తున్నారు.

రాజకీయ పార్టీల బూత్ ఏజెంట్లతో సమన్వయంతో ముందుకు వెళ్లాలి

## సమన్వయ లోపం

'సర్'లో రాజకీయ పార్టీల గుర్తింపు పొందిన బూత్ ఏజెంట్లతో సమన్వయం చేయాల్సిన బీఎల్వోలు,వారికి కూడా సరైన సహకారం అందించడం లేదని రాజకీయ పార్టీలు ఆరోపిస్తున్నాయి. రాజకీయ పార్టీల బూత్ ఏజెంట్లతో కలిసి ఓటుహక్కు ఉన్న ప్రతి ఓటరుకు ఎన్యుమరేషన్ ఫారాలు అందజేయాలి.

## ఎన్నికల నిబంధనలు ఉల్లంఘన

రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం 'సర్ పై ప్రజా అవగాహన కార్యక్రమాలు,దండోరా, గ్రామసభలు,ఫారాల పంపిణీ,జాబితాల ప్రదర్శన వంటి చర్యలు తప్పనిసరి,మండలంలో అనేక గ్రామాలలో అమలు కాకపోవడంతో నిబంధనలు అడుగడుగునా ఉల్లంఘనకు గురవుతున్నాయనే విమర్శలు వస్తున్నాయి. మండల ఎన్నికల అధికారులు కూడా సమర్థవంతమైన పర్యవేక్షణ చేపట్టడం లేదని ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేశారు. సర్ ఓటర్ కార్యక్రమాన్ని మండల గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రక్రియను జరిపించాలని మండల సంబంధిత అధికారులను గ్రామ ప్రజలు కోరుతున్నారు.



# దానిమ్మ పండు కాదండోయ్.. ఆకులతో బోలెడు లాభాలు









దానిమ్మ పండు ఆరోగ్యానికి చాలా మంచిది. ముఖ్యంగా రక్త హీనత సమస్యతో బాధపడుతున్నవారికి ఇది బెస్ట్. దానిమ్మ పండు హిమోగ్లోబిన్ స్థాయిలను మెరుగు పరుస్తుంది. అంతే కాకుండా దీనిని ప్రతి రోజూ తినడం వలన రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అయితే చాలా మంది దానిమ్మ పండుతోనే చాలా ప్రయోజనాలు అనుకుంటారు. కానీ అలా అనుకుంటే పప్పులో కాలు వేసినట్లేనంట. దానిమ్మపండుతో కంటే ఆకులతో బోలెడు ప్రయోజనాలు ఉన్నాయని చెబుతున్నారు నిపుణులు. అవి ఏవో ఇప్పుడు తెలుసుకుందాం. చాలా మంది దానిమ్మ పండ్లు తినడానికే ఎక్కువ ఇష్టపడుతారు. ఎందుకంటే దానిమ్మ పండ్లు తినడానికి రుచిగా ఉండటమే కాకుండా, ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. అయితే పండ్ల కంటే దానిమ్మ ఆకులతోనే అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంట. ముఖ్యంగా కడుపు సంబంధ సమస్యలతో బాధపడే వారికి దానిమ్మ ఆకులు చాలా మంచివని చెప్తున్నారు ఆరోగ్య నిపుణులు. చాలా మంది దానిమ్మ పండ్లు తినడానికే ఎక్కువ ఇష్టపడుతారు. ఎందుకంటే దానిమ్మ పండ్లు తినడానికి రుచిగా ఉండటమే కాకుండా, ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. అయితే పండ్ల కంటే దానిమ్మ ఆకులతోనే అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంట. ముఖ్యంగా కడుపు సంబంధ సమస్యలతో బాధపడే వారికి దానిమ్మ ఆకులు చాలా మంచిదని చెప్తున్నారు ఆరోగ్య నిపుణులు.

**1 / 5**

దానిమ్మ ఆకుల్లో మంచి ఔషధ గుణాలు ఉన్నాయంట. అందువల వీటి రసం తాగడం వలన కామెర్ల వ్యాధి, డయేరియా, మలబద్ధకం సమస్యతో బాధపడే వారు ఆ సమస్యల నుంచి త్వరగా ఉపశమనం పొందుతారంట. ముఖ్యంగా ఇది జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేస్తుందంట. దానిమ్మ ఆకుల్లో మంచి ఔషధ గుణాలు ఉన్నాయంట. అందువల వీటి రసం తాగడం వలన కామెర్ల వ్యాధి, డయేరియా, మలబద్ధకం సమస్యతో బాధపడే వారు ఆ సమస్యల నుంచి త్వరగా ఉపశమనం పొందుతారంట. ముఖ్యంగా ఇది జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేస్తుందంట.

**2 / 5**

అంతే కాకుండా దానిమ్మ ఆకులను మరగ బెట్టి ఆరసాన్ని ప్రతి రోజూ ఉదయం పరగడుపున లేదా రాత్రి పడుకునే సమయంలో తాగడం వలన అది శరీరానికి మంచి పోషకాలను అందిస్తుందంట. నిద్రలేమి సమస్యను తగ్గిస్తుందంట. అంతే కాకుండా ఈ ఆకుల రసాన్ని ప్రతి రోజూ తాగడం వలన రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుందంట. అంతే కాకుండా దానిమ్మ ఆకులను మరగ బెట్టి ఆరసాన్ని ప్రతి రోజూ ఉదయం పరగడుపున లేదా రాత్రి పడుకునే సమయంలో తాగడం వలన అది శరీరానికి మంచి పోషకాలను అందిస్తుందంట. నిద్రలేమి సమస్యను తగ్గిస్తుందంట. అంతే కాకుండా ఈ ఆకుల రసాన్ని ప్రతి రోజూ తాగడం వలన రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుందంట.

**3 / 5**

అలాగే సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు సమస్యలతో బాధపడే వారికి కూడా దానిమ్మ ఆకుల రసం వరం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. వీటిని రసాన్ని కాస్త గోరు వెచ్చగా ఉన్నప్పుడు తాగడం వలన జలుబు, దగ్గు సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుందంట. అలాగే సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు సమస్యలతో బాధపడే వారికి కూడా దానిమ్మ ఆకుల రసం వరం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. వీటిని రసాన్ని కాస్త గోరు వెచ్చగా ఉన్నప్పుడు తాగడం వలన జలుబు, దగ్గు సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుందంట.

**4 / 5**

వీటికే కాకుండా దానిమ్మ ఆకుల పేస్ట్ చర్మ వ్యాధుల నుంచి కూడా రక్షణకల్పిస్తుందని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. అందువలన తప్పకుండా వీటిని మీ డైట్ లో చేర్చుకోవాలని వారు సూచిస్తున్నారు. ( పై సమాచారం ఇంటర్నెట్ ఆధారంగా మాత్రమే ఇచ్చినది. వైద్యులు దీనిని ధృవీకరించలేదు) వీటికే కాకుండా దానిమ్మ ఆకుల పేస్ట్ చర్మ వ్యాధుల నుంచి కూడా రక్షణకల్పిస్తుందని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. అందువలన తప్పకుండా వీటిని మీ డైట్ లో చేర్చుకోవాలని వారు సూచిస్తున్నారు. ( పై సమాచారం ఇంటర్నెట్ ఆధారంగా మాత్రమే ఇచ్చినది. వైద్యులు దీనిని ధృవీకరించలేదు)


# విద్యుత్ షాక్ తో ఆవు దూడ మృతి





**బెల్లంకొండ జులై 3,(ప్రభ మనం:** మండలంలోని నాగిరెడ్డిపాలెం గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం ఎదురుగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫర్ విద్యుత్ వైర్లు తగలడంతో ఆవు దూడ అక్కడికక్కడే మృతి చెందిందని స్థానికులు తెలిపారు.ట్రాన్స్ ఫర్ కి చాలా దిగువ స్థాయిలో వైర్లు ఉండటమే ప్రమాదానికి కారణమని వారు పేర్కొన్నారు.విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే మూగ జీవి ప్రాణాలు కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇలాంటి ఘటనలు పునరవృతం కాకుండా ట్రాన్స్ ఫర్ చుట్టూ వెంటనే రక్షణ ఫినిషింగ్ ఏర్పాటు చేసి తగిన భద్రత చర్యలు చేపట్టాలని గ్రామస్తులు విద్యుత్ శాఖ అధికారులకు కోరారు.

# అబ్బాయిలకు త్వరగా బట్టతల ఎందుకు వస్తుందో తెలుసా ఈ చిన్న తప్పులే కారణం..



అబ్బాయిలకు అమ్మాయిల కంటే భిన్నమైన సమస్యలు ఉంటాయి. అబ్బాయిలకు జుట్టు తక్కువగా పెరుగుతుంది. అందుకే వారి జుట్టు సమస్యలు భిన్నంగా ఉంటాయి. అబ్బాయిలలో సర్వసాధారణమైన సమస్యలు పొడి జుట్టు, చుండ్రు. పొడి జుట్టు, చుండ్రు సమస్యలు అన్ని కాలాల్లో వీరికి సర్వసాధారణం.. జుట్టు సమస్యలు అమ్మాయిలకు మాత్రమేకాదు అబ్బాయిలకు కూడా వస్తాయి. నిజం చెప్పాలంటే.. అబ్బాయిలకు అమ్మాయిల కంటే భిన్నమైన సమస్యలు ఉంటాయి. అబ్బాయిలకు జుట్టు తక్కువగా పెరుగుతుంది. అందుకే వారి జుట్టు సమస్యలు భిన్నంగా ఉంటాయి. అబ్బాయిలలో సర్వసాధారణమైన సమస్యలు పొడి జుట్టు, చుండ్రు. పొడి జుట్టు, చుండ్రు సమస్యలు అన్ని కాలాల్లో వీరికి సర్వసాధారణం. వీటికి షాంపూ లేదా నూనె రాయడం చేస్తే సరిపోదు. జుట్టు సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. జుట్టులో తేమను నిర్వహించడానికి, పొడిబారడాన్ని తొలగించడానికి కొన్ని సహజ నివారణలను ఉపయోగించాలి. ఇది పొడి జుట్టును వదిలించుకోవడమే కాకుండా చుండ్రు వంటి సమస్యలను క్రమంగా నయం చేస్తుంది. దీని కోసం మీకు ఖరీదైన సెలూన్ చికిత్సలు తీసుకోవల్సిన అవసరం లేదు. ఇంట్లో ఈ కింది సింపుల్ చిట్కాలు ట్రై చేయండి.. మీకు ఉంగరాల జుట్టు ఉంటే.. అది పొడిబారడం త్వరగా జరుగుతుంది. ప్రతిరోజూ మీ జుట్టుకు షాంపూ చేయడం వల్ల జుట్టు నుంచి సహజ నూనెలు తొలగిపోతాయి. అందుకే వారానికి రెండుసార్లు మాత్రమే షాంపూ చేసి, మిగిలిన రోజుల్లో మీ జుట్టును నీటితో కడిగితే సరిపోతుంది. జుట్టును సూర్య కిరణాల నుండి రక్షించుకోవాలి. కిరణాలు చర్మాన్ని మాత్రమే కాకుండా జుట్టు బయటి పొరను కూడా దెబ్బతీస్తాయి. ఈ పొర జుట్టు తేమను అసురక్షితంగా ఉంచుతుంది. అందుకే బయటకు వెళ్ళేటప్పుడు టోపీ లేదా స్కార్ఫ్ ఉపయోగించాలి. తద్వారా మీ జుట్టు ఎండ నుంచి రక్షించబడుతుంది. ఉప్పు లేదా క్లోరిన్ కలిగిన నీరు వినియోగిస్తే.. అది నెమ్మదిగా జుట్టులోని తేమను తొలగిస్తుంది. దీని ప్రభావాలను తగ్గించడానికి, నిమ్మకాయ నీరు లేదా ఆపిల్ సైడర్ వెనిగర్ తో జుట్టును శుభ్రం చేసుకోవడం మంచిది. వేడి నీరు జుట్టును డ్రై అయ్యేలా చేస్తుంది. తల నుండి తేమను పీల్చుకుంటుంది. కాబట్టి మీ తల స్నానం చేయడానికి ఎల్లప్పుడూ చల్లని లేదా సాధారణ ఉష్ణోగ్రత కలిగిన నీటిని వాడటం మంచిది. ఇది జుట్టు మెరుపును కాపాడుకోవడానికి సహాయపడుతుంది. షాంపూ ఉపయోగించిన తర్వాత జుట్టులో తేమను లాక్ చేయడానికి లీవ్-ఇన్ కండిషనర్ భలేగా పనిచేస్తుంది. దీన్ని జుట్టుకు అప్లై చేసి 20-30 నిమిషాలు అలాగే ఉంచాలి. తర్వాత నీటితో శుభ్రం చేసుకోండి. ఇది జుట్టు పెరుగుదలను ప్రేరేపించడం ప్రారంభిస్తుంది. పొడిబారడాన్ని తగ్గిస్తుంది. ఈ కంటెంట్ సాధారణ సమాచారాన్ని మాత్రమే అందిస్తుంది. మరింత సమాచారం కోసం వైద్యుడిని సంప్రదించాలని గుర్తుంచుకోండి.

# చీటికి మాటికి జుట్టు విపరీతంగా రాలుతుందా ఈ సింపుల్ చిట్కాట్రై చేయండి


చీటికి మాటికి జుట్టు విపరీతంగా రాలుతుందా? ఈ సింపుల్ చిట్కా ట్రై చేయండి.. మీకూ జుట్టు రాలుతుందా? దీన్ని నివారించడానికి మనం రకరకాల మార్గాలు ప్రయత్నిస్తుంటాం. కానీ జుట్టు రాలడం మాత్రం ఎంతకూ తగ్గదు. దీంతో జుట్టు రోజురోజుకూ రాలిపోతోందని, బట్టతల వస్తుందని చాలా మంది డిప్రెషన్‌కు సైతం గురవుతుంటారు. వివిధ మందులు, నూనెలు ఎన్ని ప్రయత్నించినా సరైన ఫలితాలు దక్కడం.. నేటి కాలంలో ప్రతి ఒక్కరినీ వేధిస్తున్న సమస్యల్లో జుట్టు రాలడం ఒకటి. దీన్ని నివారించడానికి మనం రకరకాల మార్గాలు ప్రయత్నిస్తుంటాం. కానీ జుట్టు రాలడం మాత్రం ఎంతకూ తగ్గదు. దీంతో జుట్టు రోజురోజుకూ రాలిపోతోందని, బట్టతల వస్తుందని చాలా మంది డిప్రెషన్‌కు సైతం గురవుతుంటారు. వివిధ మందులు, నూనెలు ఎన్ని ప్రయత్నించినా సరైన ఫలితాలు దక్కడం లేదని బాధపడే వారికి నిపుణులు చక్కని పరిష్కారం చూపుతున్నారు. ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండా సులభమైన పద్ధతుల్లో ఇంటి వద్దనే వీటిని ట్రై చేయవచ్చు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం..

**ఆహారం విషయంలో ఈ జాగ్రత్తలు తప్పనిసరి**

నిజానికి, మనం తినే ఆహారం మన జుట్టు, చర్మాన్ని ప్రభావితం చేస్తుంది. అందువల్ల చర్మం ఆరోగ్యంగా, తాజాగా, ప్రకాశవంతంగా కనిపించాలంటే, జుట్టు బలంగా, పొడవుగా అందంగా ఉండాలంటే పోషకాహారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. ముఖ్యంగా ఆహారంలో విటమిన్ అధికంగా ఉండే గుడ్లు, పెరుగు వంటివి చేర్చుకోవాలి.

**ఆముదం నూనె**

ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడంతో పాటు బయటి నుండి జుట్టును పోషించడానికి ఆముదం భలేగా పనిచేస్తుంది. ముందుగా ఓ చిన్న గిన్నెలో నాలుగు టేబుల్ స్పూన్ల ఆముదం నూనె తీసుకోవాలి. దానిలో కొన్ని మెంతులు వేసి బాగా మరిగించాలి. చల్లారాక రాత్రి పడుకునే ముందు ఈ నూనెను తలకు పట్టించాలి. మరుసటి రోజు ఉదయం షాంపూతో తలస్నానం చేయాలి. రాత్రిళ్లు ఇలా చేయడం వల్ల జుట్టు రాలడం క్రమంగా తగ్గుతుంది. ముగ్గురు భార్యలు, 9 మంది పిల్లలు.. పోషించలేక దొంగగా మారిన మొగుడు! టిష్యూ వాడే వారికి అలర్ట్.. ఇవి ఎంత డేంజరో తెలుసా?



ఇంటి కిటికీలో నుంచి రూ.500 నోట్ల వర్షం.. . . అరగంట తర్వాత షాంపూతో తల స్నానం చేయాలి. ఇది తలపై కొత్త జుట్టు పెరగడానికి సహాయపడుతుంది.చీటికి మాటికి జుట్టు విపరీతంగా రాలుతుందా? ఈ సింపుల్ చిట్కా ట్రై చేయండి.. మీకూ జుట్టు రాలుతుందా? కానీ జుట్టు రాలడం మాత్రం ఎంతకూ తగ్గదు. దీంతో జుట్టు రోజురోజుకూ రాలిపోతోందని, బట్టతల వస్తుందని చాలా మంది డిప్రెషన్‌కు సైతం గురవుతుంటారు.

# ఇవి తింటే ఫుల్ ఎనర్జీగా ఉంటారు..! అలసట ఎక్కడికో ఎగిరిపోతుంది..!



పుట్టగొడుగులు మన ఆరోగ్యాన్ని చాలా రకాలుగా బాగు చేయగల శక్తి ఉన్న సహజ ఆహార పదార్థాలు. వీటిని మన ఆహారంలో చేర్చుకోవడం వల్ల శరీరానికి ఎన్నో మంచి ప్రయోజనాలు వస్తాయి. వీటిలో ఉండే ప్రత్యేక పోషకాలు శరీరాన్ని లోపలి నుంచి బలంగా చేస్తాయి. పుట్టగొడుగుల్లో ఉండే యాంటీఆక్సిడెంట్లు మన రోగనిరోధక శక్తిని బలంగా చేస్తాయి. శరీరాన్ని హాని చేసే చెడు పదార్థాల నుండి కాపాడి, వ్యాధులను తట్టుకునే శక్తిని ఇస్తాయి. పుట్టగొడుగుల్లో ఉండే సహజ పోషకాలు శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో సహాయపడతాయి. దీనివల్ల గుండెకు సంబంధించిన జబ్బులు వచ్చే అవకాశాలు తగ్గుతాయి. బరువు తగ్గాలనుకునే వాళ్ళకు పుట్టగొడుగులు చాలా మంచివి. వీటిలో కేలరీలు తక్కువగా ఉంటాయి. అందుకే డైటింగ్ చేసేవాళ్ళు వీటిని తినడం మంచిది. ఇవి తిన్న తర్వాత తొందరగా ఆకలి వేయదు. తక్కువ ఆహార పదార్థాల్లో విటమిన్ %ణ% ఎక్కువగా ఉంటుంది. వాటిలో పుట్టగొడుగులు ఒకటి. ఇది ఎముకల ఆరోగ్యానికి చాలా అవసరం. పుట్టగొడుగుల్లో విటమిన్ %దీ1, దీ2, దీ3, దీ5, దీ%6 వంటివి చాలా ఉంటాయి. వీటివల్ల శరీర శక్తి పెరిగి, అలసట తగ్గుతుంది. కొన్ని పరిశోధనల ప్రకారం.. పుట్టగొడుగుల్లో క్యాన్సర్ వ్యతిరేక గుణాలు ఉంటాయని భావిస్తున్నారు. ఇవి శరీర కణాలను కాపాడి క్యాన్సర్ రాకుండా నిరోధించగలవు. పుట్టగొడుగులు మానసిక ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. మెదడు ఆరోగ్యానికి మంచి పోషకాలు వీటిలో ఉన్నాయి. ఇవి జీర్ణవ్యవస్థను బలంగా చేయడంలో ముఖ్యంగా పనిచేస్తాయి. ఫైబర్ ఎక్కువగా ఉండటంతో మలబద్ధకం వంటి సమస్యలు తగ్గుతాయి. వీటిలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. అందుకే షుగర్ ఉన్నవాళ్లకు ఇవి మంచివి. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి. ఫైబర్ తో పాటు సెలెనియం వంటి ముఖ్యమైన ఖనిజాలు ఉండటం వల్ల పుట్టగొడుగులు శరీరాన్ని డిటాక్స్ చేయడంలో సహాయపడతాయి. చెడు పదార్థాలు బయటకు వెళ్లే ప్రక్రియను వేగంగా చేస్తాయి. పుట్టగొడుగుల్లో ఉండే విటమిన్లు, మినరల్స్ వల్ల చర్మం ఆరోగ్యంగా కనిపిస్తుంది, జుట్టు అందంగా మెరుస్తుంది. పుట్టగొడుగులను రెగ్యులర్ గా ఆహారంలో చేర్చుకోవడం వల్ల శరీరానికి శక్తి, మనసుకు ప్రశాంతత, శరీరం శుభ్రంగా ఉండటం అన్నీ కలుగుతాయి. అయితే, శుభ్రంగా ఉంచిన, సరిగ్గా వండిన పుట్టగొడుగులనే తినడం మంచిది.

# బాదం ఎక్కువగా తింటున్నారా..? నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసా..?



బాదం పప్పు చాలా మంచి పోషకాలు ఉన్న ఆహారం. దీనిలో ఉండే విటమిన్లు, మినరల్స్, మంచి కొవ్వుల వల్ల శరీరానికి శక్తి వస్తుంది. ఆకలిని కూడా అదుపులో ఉంచుతుంది. అయితే ఏ ఆహారాన్నైనా ఎక్కువగా తింటే మంచిది కాదు.. కొన్ని సమస్యలు రావచ్చు. ముఖ్యంగా బాదం పప్పును ఎక్కువ తింటే కొన్ని చెడు ప్రభావాలు తప్పవు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం. బాదం ఎక్కువగా తినడం వల్ల కొందరికి అలర్జీలు రావచ్చు. దీనిలో ఉండే ప్రోటీన్లు, నూనె పదార్థాలు శరీరానికి సరిపడకపోతే దద్దుర్లు, చర్మంపై ఎరుపు రంగు మచ్చలు, అలర్జీ లాంటి సమస్యలు ఏర్పడవచ్చు. బాదం పప్పులో కొంతవరకు నూనె ఎక్కువగా ఉంటుంది. దీన్ని ఎక్కువ తింటే జీర్ణక్రియపై ప్రభావం చూపుతుంది. ఇది కొన్నిసార్లు కడుపు నొప్పి, వాంతులు లేదా వికారం లాగా కనిపించవచ్చు. ముఖ్యంగా ఖాళీ కడుపుతో ఎక్కువ తింటే ఈ సమస్యలు మరింత ఎక్కువగా ఉండవచ్చు. బాదంలో కేలరీలు ఎక్కువగా ఉంటాయి. దానితో పాటు కొవ్వు పదార్థాలు కూడా పుష్కలంగా ఉంటాయి. ఒక పరిమితికి మించి తింటే శరీరంలో ఎక్కువ కేలరీలు చేరి కొవ్వుగా పేరుకుపోయే అవకాశం ఉంది. ఇది చాలా కాలానికి బరువు పెరగడానికి కారణమవుతుంది. బాదం పప్పులో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. తక్కువగా తింటే ఇది అరుగుదలకు మంచిది. కానీ ఎక్కువగా తింటే గ్యాస్ రావడం, కడుపు బరువుగా అనిపించడం, కడుపు నిండిన ఫీలింగ్ వల్ల అసౌకర్యం కలగడం లాంటి సమస్యలు వస్తాయి. ఫైబర్ త్వరగా అరక్కపోవడం వల్ల ఈ రకమైన సమస్యలు ఉంటాయి. బాదంలో ఆక్సలేట్స్ అనే పదార్థాలు ఉండే అవకాశం ఉంది. ఇవి ఎక్కువైతే కిడ్నీల్లో రాళ్లు ఏర్పడే ప్రమాదం ఉంటుంది. ముఖ్యంగా ఇప్పటికే కిడ్నీ సమస్యలు ఉన్నవారు బాదం ఎక్కువగా తినడం మానుకోవడం మంచిది. బాదం తొక్కతో తినడం వల్ల లేదా సరిగ్గా శుభ్రం చేయని బాదాలు తినడం వల్ల శరీరంలో సైనైడ్ వంటి హానికరమైన పదార్థాలు చేరే ప్రమాదం ఉంది. ఇది తక్కువగా ఉన్నా ఎక్కువగా తినడం వల్ల శరీరంపై చాలా కాలం పాటు ప్రభావం చూపవచ్చు. బాదం ఆరోగ్యానికి కచ్చితంగా మంచిది. కానీ ఎక్కువగా తింటే శరీరానికి హానికరమే. రోజుకు 5 నుంచి 6 బాదం పప్పులు మాత్రమే మితంగా తీసుకోవడం మంచిది.

# పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన



**తుగ్గలి, జూలై 3 (ప్రభ మనం న్యూస్):** తుగ్గలి మండలంలోని ఎద్దులదొడ్డి గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య నిర్వహణ పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని ఆరోపిస్తూ బీజేపీ మండల అధ్యక్షుడు టైలర్ లక్ష్మన్న, మాజీ మండల అధ్యక్షుడు లక్ష్మణ్ స్వామి శుక్రవారం సంయుక్త కలెక్టర్ నూర్ ఖమర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్య పరిస్థితి రోజురోజుకూ అధ్వాన్నంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాలువలను సకాలంలో శుభ్రం చేయకపోవడంతో మురుగునీరు నిల్వ ఉండి దుర్వాసన వెదజల్లుతోందని, ఫలితంగా దోమల బెడద విపరీతంగా పెరిగిందని తెలిపారు. దీని వల్ల గ్రామ ప్రజలు వైరల్ జ్వరాలు, డెంగ్యూ, మలేరియా వంటి అంటువ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఈ సమస్యలను పలుమార్లు పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆరోపించారు. అందువల్ల ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వెంటనే గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టడంతో పాటు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న పంచాయతీ కార్యదర్శిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని సంయుక్త కలెక్టర్‌ను కోరారు.

# నేడు - రేపు జరిగే బి ఎల్ ఓ స్పెషల్ కాంపెయిన్ డేకు తప్పక హాజరు

మండల తాహాశీల్దార్ వలీభాష ఆదేశాలు జారీ



**పెద్దకడుబూరు జులై 03,ప్రభ మనం:** మంత్రాలయం నియోజక వర్గం ఇ.ఆర్ ఓ. ఆదేశాల మేరకు ఈనెల 4.5.తేదిలలో జరిగే స్పెషల్ కాంపెయిన్ డే నిర్వహించడం జరుగుతుందని శుక్రవారం మండల తహసీల్దార్ వలీబాష తెలిపారు.ఈ సందర్బంగా తెలియజేస్తూ మండలంలోని బూత్ స్థాయి అధికారులు అందరు మీయొక్క పోలింగ్ బూత్ కు సంబంధించిన ఏనుమరేషన్ ఫారంలతో పాటు డిజిటలైజేషన్ చేయాలని బిఎల్ ఓ సిబ్బంది తెలిపారు.

Office adress....EDITED & PUBLISHED AND OWNED BY.EDITOR : V.LINGAMURTHY. PUBLISHED AT : VSAR PUBLICATION VSAR PUBLICATIONS91/4-31-3-1B, BALAJINAGAR, KURNOOL, ANDHRA PRADESH - 518006CONTACT NO :9000367833.RNI,APTEL/26/A 3829,E-MAIL.ID prabhamanam@gmail.com